



RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ట్ : 01 ఆదివారం సంపుటి : 28 సంచిక : 209

# క్లిష్ట సమయంలో పార్టీకి
# కంచుకోట లా నిలిచాడు

**- జిల్లా రాజకీయాల్లో చెరగని ముద్ర వేశాడు**



(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)
నిన్న మొన్నటి వరకు మార్కాపురం రాజకీయాల్లో నవతరం నాయకుడు అతను. తాజా ఎన్నికల్లో జిల్లాలో గుర్తింపు పొందిన నాయకుడు అయ్యారు ఈ ఆర్యవైశ్య దిగ్గజం. వక్కలగడ్డ మల్లికార్జున..,ఈ పేరు మార్కాపురం ప్రాంత ప్రజానీకానికి సుపరిచితం.గత పురపాలక పాలనలో ఒక ట్రేడ్ మార్క్ సంపాదించి,పాలన అంటే అలా ఉండాలి అని జనానికి దగ్గరయ్యారు. ఆ తర్వాత టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గా అనేక కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర నాయ కత్వం దృష్టిలో మంచి గుర్తింపు తెచ్చు కున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం పట్టణం పై పట్టు నిలుపుకోవడం 2లో

## జోరు వర్షంలో
# పెన్షన్లు పంపిణీ చేసిన

**... మంత్రి డోల, గూడూరి**




అగ్ని న్యూస్, పెద్దారవీడు(ఆగష్టు 31): సామాజిక భద్రత, భరోసా లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని, సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు దినం కావడంతో ఒక రోజు ముందుగానే శనివారం ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు పెన్షన్లు అందిస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు.శనివారం ఉదయం 2లో

# క్లిష్ట సమయంలో పార్టీకి కంచుకోట లా నిలిచాడు

మొదటి పేజి తరువాయి

టీడీపీ కి కత్తి మీద సాము లా మారింది. ఒక వైపు పార్టీ,మరో వైపు వ్యక్తిగతం గా తనకు చాలా కావాల్సిన వ్యక్తి. ఇలాంటి సంక్లిష్ట పరిస్థితుల్లో ఆవేశాలకు లోను కాకుండా, వ్యక్తిగత అంశాలు పక్కన పెట్టి, పార్టీ నిబద్ధతకు నిలబడ్డారు. వత్తిళ్లు వచ్చిన, సమస్యలు వెంటాడిన పార్టీ అధిష్టానం తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించారు. పార్టీలో నెంబర్ 2 గా ఉన్న వక్కలగడ్డ,కందుల నారాయణ రెడ్డి కి ఎన్నికల వేళ వెన్నుదన్నుగా నిలిచారు.ఎన్నికలు ముగిశాయి. ఫలితం అనుకున్న విధంగా నే అనుకూలంగా వచ్చింది. భవిష్యత్తు ఎలా అనేది కాసేపు పక్కన పెడితే,ఎన్నికల్లో ప్రజలకు మనం ఇచ్చిన హామీలను నెరవేర్చాలనేదే కిం కర్తవ్యం.

### మునిసిపల్ రాజకీయ క్రీడ కు దూరంగా....

సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత టీడీపీ దూకుడు పెంచింది. ఒంగోలు వంటి కార్పోరేషన్ లను తన ఖాతాలో వేసుకుంది. మార్కాపురంలో అలాంటి అవకాశం ఉన్నా, వక్కలగడ్డ మల్లికార్జున అంతగా ఆసక్తి చూపించడం లేదు.అలాంటి రాజకీయాలు వద్దు. నేరుగా ప్రజల ద్వారా గుర్తింపు పొందాలనే ఆలోచన.

### నామినేటెడ్ పదవి వలచేనా..?

అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్రంలో పార్టీ నాయకులను సంతృప్తి పరచడం కోసం వ్యూహాలు పన్నుతున్నారు. నామినేటెడ్ పదవుల పందేరం లో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. జిల్లాల వారీగా,నియోజకవర్గాల వారీగా ఎవరెవరు పార్టీ కికష్ట సమయాల్లో అండగా నిలిచారు అనే దానిపై నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని నిర్ణయించారు అని సమాచారం. ఈ క్రమంలో గత ఐదు సంవత్సరాలుగా పార్టీ కి అండగా, కందుల నారాయణరెడ్డి కి తోడుగా ఉంటూ, కార్యకర్తల బాగోగులు చూసుకుంటూ వస్తున్న వక్కలగడ్డ మల్లికార్జునకు నామినేటెడ్ పదవి దాదాపు ఖాయం అని పార్టీ కీలక నాయకులు భావిస్తున్నారు. మరి బాస్ చంద్రబాబు ఎలాంటి హోదా ఇస్తారో చూడాలి మరి..!

## ముమ్మరంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం







అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు 31): మండల వ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది.ఎంపీడీవో తోట చందన ఆదేశాల మేరకు శనివారం ఉదయం 6 గంటల నుంచే పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.మండలంలోని గోగులదిన్నెలో వర్షం సైతం లెక్క చేయకుండా సిబ్బంది పింఛన్లు పంపిణీ చేశారు. ఆదివారం సెలవు దినం కావడంతో ఒకరోజు ముందే పింఛన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ మేరకు సాయంత్రం 4 గంటల వరకు 7067 పింఛన్లలో 6361 మందికి పంపిణీ చేశారు.90 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయ్యింది అని ఎంపీడీవో తోట చందన తెలిపారు.

## జోరు వర్షంలో పెన్షన్లు పంపిణీ చేసిన... మంత్రి డోల, గూడూరి

మొదటి పేజి తరువాయి

యర్రగొండపాలెం నియోజక వర్గం, పెద్దారవీడు మండలం, దేవరాజుగట్టు గ్రామంలో సర్పంచ్ మెట్టు లక్ష్మి దేవి, టిడిపి మండల అధ్యక్షుడు మెట్టు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జోరుగా వర్షం కురుస్తున్నా పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్దిదారులకు మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, యర్రగొండపాలెం నియోజక వర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తో కలసి ఫించన్ నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎన్నికల మ్యానిఫెస్టులో ఇచ్చిన వాగ్దానం మేరకు ఇంతకుముందు 3,000 రూపాయలు ఉన్న పెన్షన్ ని 4,000 రూపాయలకు పెంచడం, మూడు నెలల బకాయిలు కలిపి మొత్తం 7,000 రూపాయల పెన్షన్ జులై మాసంలోనే ఇవ్వడం జరిగిందన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇంత పెద్ద ఎత్తున పెన్షన్లు ఇస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంతో, అభివృద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు దినం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఒక రోజు ముందుగానే పెన్షన్లు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో 200 రూపాయలు ఉన్న పెన్షన్ ను వెయ్యి రూపాయలకు పెంచామని, అనంతరం 2 వేల రూపాయలు చేశామన్నారు. గత ప్రభుత్వం పెన్షన్ ను 2 వేల రూపాయల నుండి 3 వేల రూపాయలు చేసేందుకు 5 సంవత్సరాల సమయం తీసుకుందని, తమ ప్రభుత్వం 3 వేల రూపాయల పెన్షన్ ను 15 రోజులలో 4 వేల రూపాయలకు పెంచి,ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మార్చి ,ఏప్రిల్, మే నెలలకు సంబంధించి మూడునెలల పెంచిన పెన్షన్ 3 వేల రూపాయలతో కలిపి 7 వేల రూపాయలను జులై,1వ తేదీనే అందించడం జరిగిందన్నారు. విభిన్న ప్రతిభావంతులకు 3 వేల నుండి 6 వేల రూపాయలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి 5 వేల నుండి 10 వేల రూపాయలకు,పక్షవాతం వంటి వ్యాధులతో బాధపడుతూ మంచం మీద నుండి లేవలేని పరిస్థితిలో ఉన్నవారికి 5 వేల నుండి 15 వేల రూపాయలకు పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని మంత్రి చెప్పారు. ఉచిత ఇసుక విధానాన్ని తీసుకు వచ్చామన్నారు.నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను అమలుచేస్తూ ఉద్యోగావకాశాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రాల ప్రాజెక్టు తుంగభద్ర గేటుకొట్టుకు పోతే ముఖ్యమంత్రి ప్రత్యేక కొరవ తీసుకొని నీరు వృధాగా పోకుండా గేట్లు అమర్చేలా చర్యలు తీసుకోవడంతో పాటు రైతుల ప్రయోజనాల కోసం పాటు పడుతున్న వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని మంత్రి అన్నారు. విధానాలు సమీక్షించుకుని సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నట్లు, రాష్ట్రంలోని అన్నీ సంక్షేమ వసతి గృహాల్లో మౌలికవసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో మొత్తం 2 లక్షల 91 వేల 534 మందికి ఈ రోజు 199 కోట్ల రూపాయలు పింఛన్ కింద ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు.యర్రగొండపాలెం నియోజక వర్గంలో 36,581 మందికి 25 కోట్ల రూపాయలు ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్లు అందచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మెట్టు లక్ష్మీదేవి, ఎంపిటిసి దండ వెంకట రవణమ్మ, మండల పార్టీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాసల రెడ్డి , మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాసులు రెడ్డి , జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గుమ్మ గంగరాజు, మాజీ జెడ్పిటిసి జడ రవి,జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాబు ఎర్రగొండపాలెం మండల టిడిపి అధ్యక్షులు చేకూరు సుబ్బారావు మంత్ర నాయక్ నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల అబ్రహం, జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చంటి ,వెన్న బోడి రెడ్డి ,కొండారెడ్డి, ఎంపీటీసీ పాపిరెడ్డి వెంకట్రెడ్డి, నక్క శీను, తోకల ఎల్లయ్య ,బలుసుపాటి దానం సర్పంచులు, ఎంపిటిసిలు,సచివాలయ ఉద్యోగులు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జోరు వానకు కూలిన మిద్దె ముందు భాగం



అగ్ని న్యూస్,కంభం (ఆగస్టు 31): పట్టణంలో రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు కంభం పట్టణంలోని కాపవీధి ఏరియాలో ఒక పాత మిద్దె ముందు భాగం జోరు వానల దాటికి కుప్పకూలింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఆ వీధిలో విద్యుత్ తీగలు తెగిపోయి రోడ్డు మధ్యలో వేలాడుతున్నాయి. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా విద్యుత్ అధికారులు సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# జలమయమైన రహదారులు



## - గుంత ఎక్కడో పల్లం ఎక్కడో తెలియని పరిస్థితి

అగ్ని న్యూస్,పొదిలి (ఆగస్టు31): పట్టణంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి రహదారులన్ని జలమయం అయ్యాయి. వాహన దారులు,పాదచారులు రాకపోకలకు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. స్దానిక విశ్వనాథ పురం యంపిడిఓ కార్యాలయం సమీపంలో మోకాలి లోతు నీటితో రాకపోకలు కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. క్రొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అయిన అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక పోవడంతో వర్షపు నీరు రోడ్డుపై నిలిచి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రాత్రి పూట రాకపోకలు ఇంకా కష్టంగా కొనసాగుతున్నాయి. తరచు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఇదే మార్గం గుండా ప్రయాణిస్తున్నా దృష్టి సారించక పోవడం శోచనీయం.

# వర్షంలోనూ కొనసాగిన ఫించన్ పంపిణీ



అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు 31):మార్కాపురం పట్టణం లో ఫించన్ పంపిణీ వర్షం లోనూ కొనసాగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన పెన్షన్ కార్యక్రమంలో భాగంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ఆదేశానుసారం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వెంకట సత్యనారాయణ 25వ వార్డులో వర్షం కురుస్తున్నా, సచివాలయం సిబ్బంది ద్వారా వృద్ధాప్య పెన్షన్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఫించన్లు పంపిణీ యజ్ఞం లా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.







ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy


అభివృద్ధి ప్రధాత
ఆర్యవైశ్యుల ముద్దుబిడ్డ
మా మార్గదర్శకులు ....
శ్రీ వక్కలగడ్డ మల్లికార్జున గారికి
మొగిలి లక్ష్మిసుబ్బయ్య
దమ్మాల సుబ్రమణ్యం
రాముడు
happy Birthday
VMR garu
జన్మదిన శుభాకాంక్షలు
కె. వెంకటేశ్వర్లు
పువ్వాడ సతీష్ (బాంబే)
శ్రీను


అభివృద్ధి ప్రధాత
ఆర్యవైశ్యుల ముద్దుబిడ్డ
మా అన్నయ్య ...
శ్రీ వక్కలగడ్డ మల్లికార్జున గారికి
జన్మదిన శుభాకాంక్షలు
Happy Birthday Annayya
కర్నాటి ఫణీంద్ర
ఐరన్ వ్యాపారం - మార్కాపురం


మితబాషి, నిగర్వి
మా ఆత్మీయులు
శ్రీ వక్కలగడ్డ మల్లికార్జున గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ కందుల నారాయణ రెడ్డి గారు
శాసనసభ్యులు, మార్కాపురం
HAPPY Birthday
VMR Garu
NET FRIENDS


అభివృద్ధి ప్రధాత
ఆర్యవైశ్యుల
ముద్దుబిడ్డ
శ్రీ వక్కలగడ్డ మల్లికార్జున గారికి
జన్మదిన శుభాకాంక్షలు
అచ్యుత పెద్ద వెంకటేశ్వర్లు
బంగారు వ్యాపారం - మార్కాపురం
సముద్రాల రమేష్
ఆలంపల్లి శ్రీనివాస్


అభివృద్ధి ప్రధాత
ఆర్యవైశ్యుల ముద్దుబిడ్డ
మా బావగారు
శ్రీ వక్కలగడ్డ మల్లికార్జున గారికి
జన్మదిన శుభాకాంక్షలు
గుండా శ్రీనివాసరావు
మార్కాపురం
గుండా రమేష్ కుమార్
విజయలక్ష్మి ఫ్యాన్సీ
మార్కాపురం
గుండా ప్రసాదరావు
U.S.A.
గుండా కిషోర్ బాబు
U.S.A.



## మునిసిపల్ కమీషనర్ గా శ్రీనివాసులు

అగ్ని న్యూస్,పొదిలి(ఆగష్టు 31): మునిసిపల్ కమీషనర్ గా పూసల శ్రీనివాసులు ను నియామకం చేస్తూ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ నుండి ఉత్తర్వులు వచ్చినట్లు సమాచారం. శ్రీనివాసులు ప్రస్తుతం నరసరావుపేట మున్సిపాలిటీ లో గ్రేడ్ -1 మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నారు.పొదిలి మున్సిపాలిటీ కి బదిలి పై కమీషనర్ గా వస్తున్నారని వినికిడి.

## నగర పంచాయతీలో పచ్చదనానికి శ్రీకారం చుట్టాలి



### - ఎమ్మెల్యే ముత్తుముల

అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు31): నగర పంచాయతీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిద్దలూరు పట్టణాన్ని ఆదర్శ నగర పంచాయతీగా తీర్చిదిద్దాలని తెలిపారు. ముఖ్యంగా పట్టణంలో పచ్చదనానికి శ్రీకారం చుట్టి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశానికి ఛైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య అధ్యక్షత వహించారు.

## పురంధేశ్వరిని కలిసిన బిజెపి నాయకుడు జీవి రెడ్డి



అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగష్టు 31): విజయవాడలో బీజేపీ రాష్ట్ర కార్యాలయం లో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన సభ్యత్వ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పురంధేశ్వరి హాజరయ్యారు. బీజేపీ యువమోర్చ రాష్ట నాయకులు జీవి రెడ్డి,ఈ సందర్భంగా పలు విషయాలు పురంధేశ్వరి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపిని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తీసుకెళ్లాలని దీంతో పాటుగా గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సభ్యత కార్యక్రమం నమోదు చేర్పించాలని ఆమె సూచించారని తెలిపారు.

## ఇంటింటికి పెన్షన్ పంపిణీ చేయడం ఆనందంగా ఉంది



### - ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్

అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు 31): పట్టణంలో 33 వ వార్డు లో శనివారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఇంటి ఇంటికి తిరిగి అవ్వ తాతలకి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని కౌన్సిలర్ నాలి కొండయ్య తెలిపారు. ఒకటో తారీకు సెలవు దినం కావడంతో ముందు రోజు పంపిణీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు శనివారం వార్డులో ఉన్న అవ్వ తాతలకు, దివ్యాంగులకు పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రతి ఒకక్క అవ్వ తాత రుణపడి ఉంటారని, అవ్వతాతలను కంటికి రెప్పలా కాపాడు కుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సచివాలయ సిబ్బంది, వార్డులో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల కళ్లల్లో ఆనందాన్ని చూస్తుంటే.. చాలా సంతోషంగా ఉంది



### - శాసనసభ్యులు దామచర్ల

అగ్ని న్యూస్, ఒంగోలు (ఆగస్టు 31): ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తుంటే.. చాలా సంతోషంగా ఉందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ తెలిపారు. వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జనార్దన్ తెలిపారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరంలోని 21వ డివిజన్ నందు పర్యటించిన జనార్దన్ స్థానిక నేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి వృద్ధులకు వితంతువులకు పింఛన్లు పంపిణీ చేశారు. వర్షంలో కూడా పింఛన్లు పంపిణీ చేయడం, లబ్ధిదారులతో మాట్లాడడం అందరినీ ఆకర్షించింది. ఈ సందర్భంగా జనార్దన్ మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబర్ 1న సెలవు కావడంతో ముందు రోజే పెన్షన్ల పంపిణీకి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, లబ్ధిదారుల సంక్షేమం కోసం ఆలోచించే కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో టీడీపీ జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ , ఒంగోలు మేయర్ సుజాత, కమీషనర్ వెంకటేశ్వరావు, ఒంగోలు నగర టీడీపీ నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## విచారణ ఖైదీలకు బెయిల్ అప్లికేషన్ వేసుకునే హక్కు ఉంది




అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు 31): పట్టణంలోని సబ్ జైల్ ను అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.మేరీ సారా దానమ్మ సందర్శించారు. విచారణ ఖైదీలను వారి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి బెయిల్ అప్లికేషన్ వేసుకునే హక్కు ఉందని తెలియజేశారు. సబ్ జైల్లో వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. న్యాయ మూర్తులు గాని, లీగల్ ఎయిడ్ క్లినిక్ న్యాయవాది గాని సబ్ జైలును సందర్శించినప్పుడు వారికి తమ సమస్యలను తెలుపు కోవచ్చున్నారు. దోమల నివారణకు చర్యలు చేపట్టాలని జైలు అధికారులను ఆదేశించారు. ఆర్థిక స్తోమత లేని వారికి వారి కేసులను వాదించడానికి ఉచిత న్యాయవాదిని పొందవచ్చని తెలియజేశారు. క్షణికావేశంలో తప్పిదాలు చేయవద్దని, ఏమైనా సమస్యలు ఉంటే ప్రశాంతంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ హెడ్ వార్డెన్ పి. రవీంద్రనాథ్ ,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు,జైలు సిబ్బంది, విచారణలో ఉన్న ఐదు మంది ఖైదీలు పాల్గొన్నారు.



## అమర్ సింగ్ సేవలు మరువలేనివి

- యంఈఓ పి ఆంజనేయులు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఆగస్టు 31):మండలంలోని యం పి యస్ అంబేద్కర్ నగర్ పాఠశాలలో పనిచేస్తున్న అమర్ సింగ్ నాయక్ శనివారం పదవీ విరమణ చేశారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో యంఈఓ పి.ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై అమర్ సింగ్ సేవలను కొనియాడారు. సుమారు 28 సంవత్సరములు ఉపాధ్యాయ వృత్తిలో ఎందరో విద్యార్థుల భవిష్యత్తు కు బంగారు బాటలు వేసి ఎందరికో మార్గదర్శకంగా నిలవటం అభినందనీయమన్నారు.విద్యార్థులను , తోటి ఉపాధ్యాయులను కుటుంబ సభ్యులు గా భావించి అందరితో ప్రేమానురాగాలతో వివాద రహితంగా వుండటం ప్రస్తుత ఉపాధ్యాయులకు మార్గదర్శకమన్నారు.సమయపాలన అంకిత భావంతో విద్యార్థుల శ్రేయస్సే ప్రధమ కర్తవ్యంగా భావించిన అమర్ సింగ్ సేవలు మరువ లేనివన్నారు.మరో ముఖ్య అతిథి యం ఈ ఓ 2 మల్లూ నాయక్ మాట్లాడుతూ ఎన్నిరోజులు పనిచేసినా ఎలా పని చేశామన్నదే గుర్తిస్తారనీ , ఎక్కడ విధులు నిర్వహించినా మంచి పేరు తెచ్చుకోవటం గొప్ప విషయమని, స్నేహ పూర్వక వాతావరణం ఉండేలా పనిచేయటం మంచి మార్గదర్శకం అన్నారు. యుటిఎఫ్ జిల్లా నాయకులు శ్యాంరాజ్, అమర్ సింగ్ గురించి మాట్లాడుతూ మంచి మృదు స్వభావి అని, ఏ విషయంలో నైనా మంచి సహకార భావంతో వుండే వారన్నారు. ఎస్ టి యు నాయకులు తిరుపతి నాయక్ మాట్లాడుతూ పాఠశాలలో ఏ సలహా సంప్రదింపుల కైనా పెద్ద దిక్కుగా వుంటూ మంచి ఆదర్శ భావాలతో అందరికీ ఆదర్శంగా ఉన్నారని కొనియాడారు. సన్మాన గ్రహీత అమర్ సింగ్ మాట్లాడుతూ మనకు అప్పగించిన పని చేయటం , వృత్తినే అందరూ దైవంగా భావించాలని , పిలుపునిచ్చారు. అమర్ సింగ్ నాయక్ ను యంఈఓ లు, పాఠశాల సిబ్బంది పూలదండ , శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో యం ఇ ఓ లతో పాటు హెచ్ ఎమ్ చెన్నకేశవ స్వామి, ఉపాధ్యాయులు రాములు నాయక్, సి ఆర్ యం టి కోటేశ్వరరావు, మూర్తి, ఎల్లయ్య, బంధువులు పాల్గొని సన్మానించారు.

## తుఫాన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఆగస్టు 31):తుఫాన్ కారణంగా యర్రగొండపాలెం మండలంలో అత్యవసర సహాయం, సమాచారం కోసం తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ హరిబాబు తెలిపారు. తుఫాను కారణంగా భారీ వర్షాలు, వేగవంతమైన గాలులు వీచే ప్రమాదం ఉందని అన్నారు.యర్రగొండపాలెం మండలంలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.పాత మిద్దెలు, పాడు బడిన కట్టడాల క్రింద నివశించే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వాగులు వంకలు పొంగి పొర్లుతున్నందున ప్రస్తుతం వాటిని దాటే ప్రయత్నం చేయరాదని,మండలం లోని గ్రామ రెవిన్యూ అధికారులు అందరూ గ్రామాలలో 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.మండల కేంద్రం నందు కంట్రోల్ రూము ఏర్పాటు చేశామని, తుఫాను వల్ల ఎలాంటి ఇబ్బందులు కలిగిన యెడల చరవాణి నెం. 93988 18629 ను సంప్రదిచాలని తహసీల్దార్ హరిబాబు తెలిపారు.

## నిధుల అవకతకలపై విచారణ చేపట్టిన డిఎల్పిఓ వై భాగ్యవతి



అగ్ని న్యూస్,తర్లుపాడు(ఆగస్టు 31): మండల కేంద్రం తర్లుపాడు గ్రామ పంచాయితీ కార్యదర్శి అచ్యుతరావు పై తర్లుపాడు పంచాయితీ నిధులపై అవకతవకలు జరిగాయని వచ్చిన పలు పిర్యాదులపై మార్కాపురం డి ఎల్ పి ఓ వై భాగ్యవతి జిల్లా డి పి ఓ ఆదేశాల మేరకు శనివారం తర్లుపాడు ఎంపీడీఓ కార్యాలయం లో విచారణ చేపట్టారు. తర్లుపాడు పంచాయతీ నిధులు గోల్ మాల్ అయ్యాయని, పంచాయితీ ట్రాక్టర్ కు గ్రీన్ అంబాజిడర్ లు రిక్షాల ద్వారా చెత్తను సేకరించాలని, ట్రాక్టర్ డిజిల్ పేరిట దుర్వినియోగం జరిగిందని,డంపింగ్ యార్డ్ మైంటైన్ కింద నిధులు దుర్వినియోగం అయ్యాయని, బ్లీచింగ్ పౌడర్ పేరిట 2.50 లక్షలు మేర దుర్వినియోగం జరిగిందని వచ్చిన పలు పిర్యాదులపై డిఎల్పిఓ సమగ్ర విచారణ జరిపారు. తర్లుపాడు టీడీపీ నాయకులు గౌతుకట్ల సుబ్బయ్య, మేకల వెంకట్, ఈర్ల కాశయ్య, వెన్నా వెంకటరెడ్డి, గుంటూ రత్నకుమార్, షేక్ అఫ్రోజ్ పంచాయతీ లో పంచాయతీ కార్యదర్శి విద్యుత్ లైట్స్, పారిశుద్యం, డ్రైనేజీ లు తీయకుండానే బిల్లులు మార్చారాంటు, ఏం బుక్ కు ఖర్చు కు సంబందించిన వివరాలు సంబంధం లేకుండా ఉంటాయని వీటిపై సమగ్ర విచారణ జరిపి వీటిపై తగు చర్యలు తీసుకోవాలని డిఎల్ పి ఓ భాగ్యవతి కి అర్జీ ఇచ్చారు. పంచాయితీ నిధులపై అవకతవకలను సమగ్ర విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక పంపడం జరుగుతుందని డిఎల్పి ఓ వై భాగ్యవతి తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ పల్లెపోగు వరాలు, ఎంపీడీఓ నరసింహులు ,సీనియర్ అసిస్టెంట్ బి చంద్రశేఖర్,ఈఓఆర్డి బాలకృష్ణ పాల్గొన్నారు.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)